
# పెద్దల సబ్బాతుబడి పాఠములు

# యెహోషువ గ్రంథము

# విశ్వాస పాఠములు

## నాల్గవ త్రిమాసం-2025



**అక్టోబరు, నవంబరు, డిశంబరు - 2025**


గ్రంథకర్త

**బర్నా మగయరోశి**

అనువాదం

**చింతా ప్రకాష్**

7వ పాఠం నవంబరు 8-14

# అంతిమ నమ్మకం : ఒక యుద్ధ భూమిలో ఆరాధన

సబ్బాతు మధ్యాహ్నము నవంబరు 8

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : యెహోషువ 5:1-7; నిర్గమ 12:6; 1కొరింథి 5:17; యెహోషువ 8:30-35; ద్వితియో 8:11; 14; హెబ్రీ 9:11,12.**

**కంఠతవచనం : "కాబట్టి మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి అప్పుడవన్నియు మీకు అనుగ్రహింపబడును" (మత్తయి 6:33)**

ఇశ్రాయేలు ప్రజలకు కొన్ని ప్రమాదకరమైన పరిస్థితులు వారికి వాగ్దానము చేయబడిన దేశములో పొంచియున్నను, వారు ఆ వాగ్దాన దేశములో ప్రవేశించి, ఇశ్రాయేలు ప్రజలందరు దేవునికి తిరిగి ప్రతిష్టించుకొనిన తరువాత సంభవించిన సంఘటనలను గూర్చి ఈ వారం చదవనైయున్నాము. ఇశ్రాయేలీయులందరిలో ఒకవేళ సున్నతి పొందనివారుంటే, వారందరు శత్రువుల భూభాగములో ఉన్నపుడు సున్నతి పొందవలెనని, తెలివి తక్కువ తీర్మానమును యెహోషువ తీసుకున్నాడు (యెహోషువ 5:1-9) ప్రమాదపరిస్థితులు ఎదురుగా కనిపిస్తున్నా పస్కా పండుగను ఆచరిద్దామని తీర్మానించిరి (యెహోషువ 5:10-12) వాగ్దాన భూమిని ఆక్రమించుకొనే పూర్తిస్థాయి యుద్దము ఒక ప్రక్క జరుగుచుండగ బలిపీఠమును నిర్మించి, యెహోవ దేవునికి ఆరాధన, బలులు అర్పించాలని నిర్ణయించుట (యెహోషువ 8:30-35) ఇశ్రాయేలీయుల గోత్రములలో ఏడు గోత్రములవారు, వారికి రావలసిన స్వాస్థ్యము పంచి పెట్టబడక ముందే దేవుని మందిరమును నిర్మించే ప్రణాళికను వేయుట (యెహోషువ 18:1,2) వంటి నిర్ణయాలు సరియైనవి కావు.

మనము విస్తారమైన పనులను కలిగియున్న ఈ దినాలలో, జీవితానికి సంబంధించిన అత్యవసరములపైనే మన దృష్టి పెట్టి వాటిని పరిష్కరించుటకు సమయమును వెచ్చిస్తాము. దేవుడు మన అనుదిన జీవితములలో చేయుచున్న ఎన్నో కార్యములను, పొందుకొనుచున్న మేళ్ళను గూర్చి నిర్లక్ష్యము చేస్తూ, దేవునికి, మన సమయమును, తలాంతులను సమర్పించుకొని ఆయనకు వందనములు సమర్పించుకొనుటలో అనేకసార్లు నిర్లక్ష్యము చేయుచున్నాము. నేడు మన జీవితాలలో ఏమి సాధించామనే కొలతల మీద ఆధారపడి, ఏది మనకు అనుకూలమైనదనే దృక్పథముతో ఉదయము, సాయంత్రము దేవునితో గడపవలసిన ఆరాధన సమయమును, కుటుంబ ప్రార్థన బలిపీఠమును నిర్లక్ష్యము చేస్తూ, ఇహలోక సంబంధమైన కార్యములు చేయుటలోను ప్రాధాన్యతనిస్తూ, మన క్రైస్తవ జీవిత లక్ష్యములను మార్చివేసుకుంటున్నాము.

అయినప్పటికి, మనందరికి తెలిసిన విధముగాను, విస్తారమైన పని కలిగిన ఈ ప్రపంచములో, మనకు అందుబాటులో ఉన్న సమయమును దేవునితోను, మన ప్రియులతోను కలిసి వెచ్చించిన యెడల అది అన్నిటికన్నా మించిన పెట్టుబడిగా మారబోవుచున్నదని మన హృదయములు ఘోషించుచున్నవి.

-నవంబరు 15, సబ్బాతుదినమున, ఈ వారమునకు ఏర్పాటు చేయబడిన సబ్బాతు బడి పాఠమును అధ్యయనము చేయుటకు సిద్దపడుడి.

**ఆదివారం** **నవంబరు 9**

## నిబంధనకు మొదటి స్థానము

**యెహోషువ 5:1-7 చదువుడి. ఇశ్రాయేలీయులకు విజయము కలిగిన సమయములోనే వారిలో రెండవ తరము ఇశ్రాయేలీయులకు సున్నతి చేయవలసినదిగా దేవుడు ఎందుకు యెహోషువాకు ఆజ్ఞాపించెను?**

ఆ దేశమును గూర్చి అన్వేషణ జరిపిన తరువాత వేగులవారు ఇచ్చిన ప్రోత్సాహకరమైన నివేదికను బట్టి మరియు ఆశ్చర్యకరముగా యోర్దాను నదిని దాటిన విధానమును బట్టి, శత్రువులతో తక్షణమే యుద్దము చేయుటకు అనుకూల సమయమని భావించవచ్చును. అయితే సైనికపరమైన విజయము కన్నా ఎక్కువ ప్రాముఖ్యమైనది వేరొకటి ఉన్నది. అదే ఇశ్రాయేలీయులు దేవునితో చేసిన నిబంధన. అది చాలా ప్రాముఖ్యమైన అంశము.

నూతన తరమునకు చెందిన ఇశ్రాయేలీయులు ఆ వాగ్దాన భూమిని స్వతంత్రించుకొనుటకు ప్రయత్నించకముందు ఆ దేశము యొక్క యజమానితో వారికి ఉండవలసిన ప్రత్యేక బాంధవ్యమును గూర్చి వారు పరిపూర్ణముగా తెలుసుకొనవలసిన బాధ్యత వారిపై యుందని గ్రహించాలి. యోర్దాను నదిని దాటి క్షేమముగా అవతల గట్టుకు చేరడమంటే అది దేవుని యొక్క కృపతో కూడిన, ఆశ్చర్యకరమైన కార్యము మాత్రమే తప్ప మరొకటి కాదని వారు ముందుగా తెలుసుకొని వారు చేసిన నిబంధన గురుతును పునరుద్దరించుకొనవలెను లేక నవీకరించుకొనవలెను.

దేవుడు నియమించిన కొన్ని అవసరములకు అనుగుణ్యముగా కొన్ని మేలులను చట్టపరముగా చేయుట ద్వారా పొందుటకు దేవునితో చేసిన నిబంధన సహాయపడుతుందని కాదు గాని, దేవుడు ఇప్పటికే మన యెడల చేసిన మేలులకు కృతజ్ఞత పూర్వకముగా దేవునికి మనము ఇచ్చే జవాబే ఆయనతో మనము చేసికొన్న నిబంధన యొక్క అర్ధము. ఎటువంటి అనుమానము లేకుండా ఇదే భావమును పౌలు అంగీకరించి అన్యమతము నుండి క్రైస్తవులుగా మారిన పురుషులందరు సున్నతి విధిగా పొందాలని పౌలు స్పష్టముగా విభేధించినట్లు గలతీ పత్రిక స్పష్టపరచుచున్నది.

ఇశ్రాయేలీయులు చరిత్రలోనే గొప్ప సైనిక చర్యలో పాల్గొనబోవుచున్నారు. అందుచే వారి దండు యుద్దము చేయుట కొరకు ఆయుధాలకు పదును పెట్టుట, గుఱ్ఱాలకు జీను, సామాను కట్టుట వంటి సిద్ధపాటు పనులు చేయవలసియుండగా, అవి మానివేసి, వారు మతాచార సంబంధమైన పనిలో నిమగ్నమయ్యారు. ఆ ఆచారములో పాల్గొనుట వల్ల సైనికులు కనీసము ఆ మూడు దినాలు శత్రువుల దాడికి గురయ్యే దుర్భల స్థితిలో ఉన్నారు.

ఐగుప్తు నుండి దేవుడు వారిని విమోచించినందుకు ఆయనతో వారికున్న బాంధవ్యమును గుర్తు చేసుకొని పండుగ జరుపుకొనిరి. ఎందువలన? యుద్దము యెహోవాదే అని గుర్తించిరి. దేవుడే వారికి విజయము ఇచ్చువాడు. యేసు ఇట్లనెను "కాబట్టి మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి. అప్పుడవన్నియు మీకు అనుగ్రహింపబడును" (మత్తయి 6:33) ప్రతిరోజు అనేక అత్యవసర పనులను చేయునపుడు ఒత్తిడికి గురవుతాము. దానిలో అతి ప్రధానాంశమును మర్చిపోతాము. అదే క్రీస్తుకు మన సమర్పణ చేసుకొనుట.

**దేవునితో గడపవలసిన సమయాన్ని నిర్లక్ష్యము చేయుటను గూర్చి ఆలోచించుడి. ఆయనతో గడిపిన సమయముకన్నా ముఖ్యమైన విషయమేదైనా ఉన్నదా? ఈ విషయాన్ని ఎందుకు తేలికగా తీసుకొనుచున్నాము? ఈ బలహీనతను ఏవిధముగా ఎదుర్కొనగలము?**

## సోమవారం నవంబరు 10

### పస్కా

**వాగ్దాన భూమిని స్వాధీనపరచుకొనవలసిన అతి ప్రాముఖ్యమైన, కష్టతరమైన పనిని ముందు పెట్టుకొని, యెహోషువా ఎందుకు పస్కాను ఆచరించాలనే నిర్ణయాన్ని ఎన్నుకున్నాడు? యెహోషువ 5:10; నిర్గమ 12:6; లేవి 23:5, సంఖ్యా 28:16; ద్వితియో 16:4 చదువుడి.**

వాగ్దాన దేశమును స్వాధీనపరచుకొనుటకు ముందుగా చేసిన రెండవ ప్రాముఖ్యమైన కార్యక్రమము ఏమంటే పస్కాను ఆచరించుట. దీనిగూర్చి దేవుడిచ్చిన సమయమును బట్టి చూచిన యెడల అది ఆ నెల 14వ దినము సాయంకాలమున ఆచరించవలయును. దీని ప్రాముఖ్యత ఏమిటంటే అది ఐగుప్తులో సంభవించిన తెగుళ్ళలో 10వ తెగులు సంభవించిన సమయాన్ని గుర్తు చేస్తుంది. (నిర్గమ 12) ఆ రాత్రి దేవుని యొక్క దూత ఐగుప్తు దేశములో పుట్టిన ఐగుప్తీయుల ప్రథమ కుమారుడు చంపబడిన దినము. అందులో ఇశ్రాయేలీయులు విడువబడిరి. అటు తరువాత వారు ఐగుప్తు దేశము విడిచి వాగ్దాన దేశమునకు ప్రయాణము చేసిరి. మధ్యలో ఇశ్రాయేలీయులు ఎఱ్ఱ సముద్రములో ఆరిన నేలపై నడిచి దానిని దాటి వెళ్ళిరి. తరువాత వారి ప్రయాణమును అరణ్యములో కొనసాగించారు. ఈ విషయాలన్నింటిని యెహోషువా జ్ఞాపకము చేసుకొనెను.

ఇది ఇలా ఉండగా అరణ్యములో ఇశ్రాయేలీయుల యొక్క రెండవ తరము వృత్తాంతము ఆరంభమైంది. యోర్దాను నదిని దాటుట సంభవించినది. తరువాత సున్నతి పొందుట, పస్కాను ఆచరించుట జరిగింది. కానాను దేశ ప్రజలు ఇశ్రాయేలీయులకు శత్రువులుగా దండెత్తుటకు సిద్దపడుచుండగా దేవుడు కలుగజేసుకొని మరొక అద్భుత కార్యము ద్వారా తన ప్రజలను కాపాడుకొనెను. జరిగిపోయిన ఈ సంఘటనలన్నియు కలిపి చూచినపుడు పస్కాను ఆచరించుట ద్వారా ఇశ్రాయేలీయుల చరిత్రలో ఒక నూతన యుగమునకు ఆరంభముగా నిలిచినది.

వధింపబడిన గొఱ్ఱెపిల్ల చిహ్నము ద్వారా, ఐగుప్తు దేశములో ఇశ్రాయేలీయులు అనుభవించిన బానిసత్వము నుండి విమోచనము దొరికినదని పస్కా పండుగ ఆచరణ ద్వారా వారు గుర్తు చేసుకున్నారు. అదే సమయములో దేవుని గొఱ్ఱె పిల్లగా రానైయున్న వానిని దృష్టాంతముగా దాని యొక్క నెరవేర్పును ముందుగా సూచించెను. (యోహాను 1:29,36; 1కొరింథి 5:7; 1పేతురు 1:18,19). దేవుని గొఱ్ఱెపిల్ల మన పాపముల నిమిత్తమై విమోచన క్రయధనముగా తన ప్రాణమును పెట్టి పాప దాస్యము నుండి మనలను విమోచించెను. ప్రభు రాత్రి భోజన సంస్కారములో, చివరి బలియర్పణగా తనకు తాను అర్పించుకొనక ముందు యేసు ఈ పస్కా ఆచరణను ఆయన మరణమునకు జ్ఞాపకార్ధముగా మార్చి వేసెను (మత్తయి 26:26–29; 1కొరింథి 11:23–26).

అయితే పస్కా మరియు ప్రభురాత్రి భోజన సంస్కారము ఇంకా ఎక్కువ మహిమాన్వితమైన వాస్తవమును సూచిస్తున్నవి. విమోచింపబడే జనులు పరలోకపు కానానులోనికి ప్రవేశించనైయున్నారు. ప్రకటికుడైన యోహాను "దాటి వెళ్ళడము" అనే సంఘటనను దృష్టాంతముగా చిత్రీకరిస్తూ విమోచింపబడిన 144000 మంది స్పటిక సముద్రము మీద నడచి వెళ్ళే దృశ్యము వర్ణించాడు. ఎఱ్ఱసముద్రము, యోర్దాను నది దేవుని సింహాసనము ఎదుట దృష్టాంతములుగా ఉన్నవి. (ప్రకటన 4:6; 7:9,10) గొఱ్ఱెపిల్ల వివాహ మహోత్సవమునకు పస్కా ఆచరణ మరియు ప్రభురాత్రి భోజన సంస్కారము దృష్టాంతములుగా ఉన్నవి. (మత్తయి 26:29; ప్రకటన 19:9).

**మన ముందు సిలువ యొక్క యదార్ధతను ఏవిధముగా అట్టి పెట్టుకొని ఉంచగలము? ప్రభురాత్రి భోజన సంస్కారమును ఆచరించనప్పుడు కూడా దానిని ఏవిధంగా గుర్తు చేసుకొనగలము?**

మంగళవారం నవంబరు 11

## బలిపీఠములను పున: ప్రారంభము చేయుట

**యెహోవా దేవునికి ఒక బలిపీఠమును నిర్మించుటకు యెహోషువాకు కలిగిన ప్రేరణ ఏమిటి? యెహోషువ 8:30,31 దీనిని ద్వితియో 11:26-30; 27:2-10తో పోల్చిచూడుడి.**

బైబిలులోని పితరుల కాలములో వారు ఒక ప్రాంతము నుండి వేరువేరు ప్రాంతాలకు వలస వెళ్ళుచూ మార్గమధ్యములో వారు నివసించిన, యాత్ర చేసిన ఆ భూమి వాస్తవికముగా దేవుడు వారికి వాగ్దానము చేసినదనియు, దానిని వారు స్వతంత్రించుకున్నారని తెలియజేయుటకు బలిపీఠములను నిర్మించేవారు. ఇప్పుడు ఈ పాఠములో పేర్కొనిన సందర్భములో ఇశ్రాయేలీయులు, దేవుడు వారి పితరులకు వాగ్దానము చేసిన దేశమును వారు స్వాధీనపరచుకొనుట ద్వారా, ఆ వాగ్దానము నెరవేరినదనుటకు సూచనగా ఒక బలిపీఠమును నిర్మించిరి. మోషే ఇశ్రాయేలీయులకిచ్చిన సూచన మేరకు నేరుగా నెరవేరినదని, బలిపీఠమును నిర్మించిరి (ద్వితియో11:26-30; ద్వితియో 27:2-10).

యెహోషువా గ్రంథములో ఉన్న మొత్తము వేదాంత వర్తమానమును వివరించుటకు యెహోషువ 8:30-35 ఒక ప్రాముఖ్యమైన పాత్రను పోషించెను. ఈ వాక్యములు మొత్తము మోషే తన ధర్మశాస్త్రము ద్వారా వివరించిన అన్ని విషయాలను గైకొనులాగున యెహోషువ బాధ్యత తీసుకొనెను. భయంకరమైన హింసాత్మకమైన యుద్ధ వృత్తాంతముతో పాటు, దేవునితో చేసుకొనిన నిబంధనను గైకొందుమని పునరుద్ఘాటించి (ఆరాధించి) ఇశ్రాయేలీయులను వారి పూర్వీకులు చేసిన నిబంధనకు కట్టుబడి ఉండే రీతిగా నడిపించెను. ఇది యెహోషువా గ్రంథము యొక్క ముఖ్య లక్ష్యము. నిబంధనకు విధేయత చూపించే జీవితములోనికి ఇశ్రాయేలును నడిపించవలసిన బాధ్యత యెహోషువ మీద ఉన్నది. (యెహోషువ 1:7) ఇదే విషయము యెహోషువ గ్రంథము యొక్క ఆరంభములోనేకాకుండా ముగింపు భాగములో కూడా గుర్తు చేయబడినది (యెహోషువ 24).

యుద్ధ పరికరములు మరియు విజయము వంటి విషయాలకే ఎక్కువ ప్రాధాన్యతనివ్వడము కాదు గాని వాటికన్నా ఇంకా ప్రాముఖ్యమైన విషయమొకటి ఉన్నది. ధర్మశాస్త్రమును గైకొనవలసిన విషయములో ఇశ్రాయేలీయులు చూపవలసిన భక్తి విశ్వాసము ప్రధానముగా ఉన్నవి. యుద్ధములో విజయమును సాధించడమనేది ఇశ్రాయేలీయుల యెడల దేవునికున్న ప్రణాళికలో భాగమైనను, దానిని నెరవేర్చుట మరియు మానవ జాతియంతటిని పునరుద్దరించడము కూడా దేవుని ప్రణాళికలో భాగమే. ధర్మశాస్త్రముగా పిలువబడిన మొదటి 5 పుస్తకాలు. "టోరహ్" మానవజాతి యొక్క భవితవ్యమునకు సంబంధించి చివరి ప్రశ్న అందులోనే ఉన్నది. అందుచే యెహోషువ ఆ ధర్మశాస్త్రము నకలును వెల్లువేయబడిన పెద్ద రాళ్ల మీద వ్రాసి పెట్టెను. ధర్మశాస్త్రము (పదిఆజ్ఞలు) యొక్క నకలును వ్రాసిన ఆ రాళ్ళు బలిపీఠమును నిర్మించుటకు వాడిన రాళ్ళ వంటివి కావు. (ద్వితియో 27:2-8 పోల్చి చూడుడి). అట్లే బలిపీఠముకు సమీపముగా ఉంచబడిన ధర్మశాస్త్రము యొక్క నకలు వ్రాయబడిన రాళ్ళు, పదియాజ్ఞలను కలిగియుండి కీర్తిస్తంభముగా లేక స్మారక స్తంభముగా నిలిచి నిరంతరము ఇశ్రాయేలు ప్రజలకు గుర్తు చేస్తూ వారు దేవునితో చేసుకున్న నిబంధన చొప్పున వారు గైకొనవలసిన విధులను, పొందే ఆధిక్యతలను గుర్తు చేసుకుంటూ జీవించాలి.

యెహోషువ భావితరములో రాబోవు (యేసును) యెహోషువ ముందుగానే సూచించాడు. నూతన నిబంధన కాలములో రానైయున్న యెహోషువ (యేసు) అతని పరిచర్య ద్వారా మానవ జాతిని తిరిగి దేవునికి విధేయత చూపే జనముగా త్రిప్పి నడిపించే బాధ్యత

ఆయనపై ఉన్నది. ఆ లక్ష్యము యేసు చేరుటకు దురాత్మ శక్తులతో పోరాడెను. మన పక్షమున నిబంధన గైకొనుటకు నెరవేర్చవలసినవి నెరవేర్చెను. "దేవుని వాగ్దానములు ఎన్నియైనను అన్నియు క్రీస్తునందు అవునన్నట్టుగానే యున్నవి గనుక మన ద్వారా దేవునికి మహిమ కలుగుటకై అవి ఆయన వలన నిశ్చయములై యున్నవి (2కొరింథి 1:20)

**పురాతన కాలములో బలిపీఠమును నిర్మించుట ద్వారా కొన్ని విధులు నెరవేర్చుటకు అవి సహాయపడినట్లు మనము నేడు ఏ ఆధ్యాత్మిక అలవాట్లు నెరవేర్చగలము?**

## బుధవారం నవంబరు 12

### రాళ్ళ మీద వ్రాయబడెను

**యెహోషువ 8:32-35 చదువుడి. ఈ వాక్యాలలో పేర్కొనబడిన చర్య యొక్క భావమేమిటి? అది నేడు మనకేమి చెప్పుచున్నది?**

..............................................................................................

ఏబాలు కొండను గూర్చి ద్వితియోపదేశకాండము (ద్వితియో 11:29; 27:4,13 మరియు యెహోషువా గ్రంథములో మాత్రమే పేర్కొనబడినది (యెహోషువ 8:30,33) గెరిజీముతో పాటు ఈ ప్రాంతములోనే నిబంధన యొక్క దీవెనలను, శాపములను చదివి వినిపించాలి. ముఖ్యముగా ద్వితియో 11:29; 27:4,13 ప్రకారము శాపములను గూర్చి చెప్పబడే స్థలమది. ఇక్కడ మందసమునకు ఇరు ప్రక్కల ఇశ్రాయేలీయులు యాజకుల సమక్షములో నిలువబడియుండాలి. (యెహోషువ 8:33) ఇశ్రాయేలీయులలో ఒక గుంపువారు ఏబాలు కొండకు ముందు భాగములో నిలువబడాలి మరియు రెండవ గుంపునకు చెందిన ఇశ్రాయేలీయులు గెరిజీము కొండకు ముందు భాగములో నిలువబడాలి. నిబంధనకు రెండువిధాలుగా సంబంధమున్నట్లు ఆ రెండు గుంపులు చిహ్నముల రూపములో అభినయించాలి. అక్కడకు తేబడిన బలియర్పణలు యేసును ఉద్దేశించి చూపిస్తున్నవి. యేసు తనకు తానుగా నిబంధనకు సంబంధించిన శాపములన్నింటిని ఆయన మీద వేసుకొనెను. ఆవిధంగా చేయుట ద్వారా ఎవరైతే ఆయనను నమ్ముదురో అట్టివారు నిబంధన ద్వారా కలుగు దీవెనలు ఆనందిస్తారు. (గలతి 3:13; 2కొరింథి 5:21).

**జనులందరికి కనబడే విధముగా ఒక కీర్తి స్తంభము మీద నిబంధన యొక్క నకలును వ్రాయవలసిన అవసరము ఎందుకు వచ్చెను? (ద్వితియో 4:.31; ద్వితియో 6:12; 8:11, 14; 2రాజులు 17:38; కీర్తన 78:7 చూడుడి)**

మానవ మాత్రులైన మనకు మర్చిపోయే గుణమున్నది. అనుదిన జీవితము ద్వారా మనకు కలుగు కలవర పెట్టే పరిస్థితులు తరచుగా ఎదురౌచున్నవి. వాటిని గుర్తు పెట్టుకొనుట సులభమే. చాలా కాలము తరువాత సంభవించే సంఘటనలను మరచిపోయే ప్రమాదమున్నది. మనము నిబంధన ద్వారా చేసుకున్న ఒడంబడికను కొన్ని ప్రత్యేక సందర్భాలైన ప్రభురాత్రి భోజన సంస్కారములో పాల్గొనేటప్పుడు జ్ఞాపకము చేసుకొనుట, మన ప్రభువుకు తిరిగి సమర్పించుకొనుట సాధ్యమవుతుంది. వ్యక్తిగతముగా దేవునికి సమర్పించుకొనుటకు ఇటువంటి ప్రత్యేక అవకాశాలు సహాయపడును. వ్యక్తిగతముగానే కాకుండా క్రైస్తవ సమాజముగా కూడా దేవుని యొక్క సహవాసములో ఎదుగుటకు అటువంటి ప్రత్యేక అవకాశములు తోడ్పడును.

**ప్రస్తుతము మనము జీవించుచున్న సమాజములో విస్తారమైన పని కలిగి అటు ఇటు తిరుగుచున్న పరిస్థితులలో ప్రభువును మరచి మన సొంత శక్తి అధికారము మీద ఆధారపడే ప్రమాదముంది. అన్నీ అనుకూలంగా సాగిపోతుంటే సుళువుగా మరచిపోవుట ఎందువలన జరుగుచున్నది?**

గురువారం నవంబరు 13

## ఆయన సన్నిధి కొరకు ఆశించుట

**యెహోషువ 18:1, 2 చదువుడి. భూమిని పంచి పెట్టే క్రమమును యెహోషువ ఏ కార్యమును బట్టి ఆటంకపరచెను?**

విభాగింపబడిన భూమి యొక్క వివరముల ప్రకారము రెండు పెద్ద గోత్రములు మరియు మనష్షే అర్ధగోత్రము యొర్దానుకు పడమరన భూమి కేటాయించబడినది. ఈ వాక్య ప్రకారము ఇశ్రాయేలీయులందరు షిలోహునకు కూడి వచ్చిరి. అక్కడ మిగిలిన ఏడు చిన్న గోత్రములకు భూమి కేటాయించబడెను.

వారు కూడి వచ్చి పరిశుద్ధ మందిరమును వేసిరి. "నా మందిరము" అనగా దేవుడు "తన ప్రజల మధ్య నివసించెదను" అని చేసిన వాగ్దానము ఇక్కడ నెరవేరినట్లుగా చూస్తున్నాము. ఏలయనగా వారక్కడ మందిరమును నిర్మించిరి (నిర్గమ 25:8; లేవి కా 26:11,12) ఇశ్రాయేలు ప్రజల మధ్యన దేవుడు నివసించుట వలన ఆయన సన్నిధి వారి మధ్యన ఉండుట వలన ఇశ్రాయేలీయులు వారికి వాగ్దానము చేయబడిన భూభాగములను స్వాధీనపరచుకొనగలిగిరి. దేవుని సన్నిధి వారి మధ్యన ఉండుట వలన ఇశ్రాయేలీయులకు నిరంతరము దేవుని దీవెనలు కలుగుచున్నవి. వారితో పాటు భూమి యందంతట దీవెనలు కల్గుచున్నవి. (ఆదికాండము 12:3) దేవునిని ఆరాధించుట వారి జీవితములో కేంద్ర బిందువుగాను శ్రేష్టమైనదిగాను ఎంచిరి. అటు తరువాత స్థానములలో ఇశ్రాయేలీయులు సాధించిన విజయములు మరియు భూమిని పంచుకొనుటయు జరిగినవి. పరిశుద్ధ మందిరము అటు తరువాత అది పరిశుద్ధ దేవాలయముగా నిర్మింపబడెను. దైవ సన్నిధి వారి మధ్యన ఉండుటచే ఇశ్రాయేలీయులు దీవింపబడిరి.

**హెబ్రీ 6:19,20; హెబ్రీ 9:11,12; హెబ్రీ 10:19-23 చదువుడి. క్రైస్తవులముగా మన మధ్య దేవుని సన్నిధి భౌతికముగా భూసంబంధమైన మందిరములో లేనప్పుడు యెహోషువ నుండి మనము ఏమి నేర్చుకొనగలము?**

దేవుని మందిరము ఆశ్చర్యకరముగా అప్పటికప్పుడు నిర్మింపబడాలనెడి ఆలోచన ఇక్కడ కనిపించుట లేదు గాని, వారి వెంబడి నిబంధన మందసమును తీసుకొని వెళ్ళుట ద్వారా దేవుని యొక్క సన్నిధి వారికి దొరుకుచున్నది. ఇదే విషయాన్ని యెహోషువా తెలియజేయుచున్నాడు. నిబంధన మందసము అతి పరిశుద్ధ స్థలములో ఉండే ప్రధాన ఉపకరణము దాని విషయమై యోహాను గ్రంథములోని మొదటి రెండు భాగాలు వివరిస్తున్నవి: దాటి వెళ్ళుట మరియు విజయమును పొందుట. ఇప్పుడు పరిశుద్ధ మందిరమును నిర్మించాలనే ప్రధానమైన తలంపును తీసుకొని రావడము ద్వారా ఒక పక్క భూమి వివిధ గోత్రములకు పంచుటయే కాక, ఇశ్రాయేలు యొక్క జీవితము దేవుని నివాస స్థలమైన పరిశుద్ధ మందిరము చుట్టూ అల్లుకొనియున్నదనియు అది భూమి మీద యావెహ్ యెహోవా దేవునికి ప్రధాన పరిపాలన కేంద్రముగా ఉండుననే పాఠము నేర్చుకొనుచున్నాము.

క్రైస్తవులముగా ఇవుడు పాప పరిహారార్ధ దినమునకు సాదృశ్యముగా పరలోకమందిరముపై మన దృష్టిని కేంద్రీకరించినపుడు నవీన శక్తులతో మన పోరాటమును కొనసాగిస్తూ, మన విశ్వాసము నిరీక్షణను కాపాడుకుంటూ, ఆధ్యాత్మిక స్వాస్థ్యము సంపాదించుకొనగలమనే పాఠమును ఇది బోధిస్తుంది. యేసు సిలువ మీద సాధించిన విజయమును బట్టి, మనము ప్రజలతో కలిసి జీవించనైయున్న దినాలు త్వరలో రానైయున్నవని విశ్వసించిన యెడల శాశ్వత కాలము ఆయనతో జీవించే హక్కును పొందుకుంటాము (ప్రకటన 21:3 పోల్చి చూడుడి).

శుక్రవారం నవంబరు 14

## అదనపు అధ్యయనం

ఎలెన్ జి వైట్, పితరులు మరియు ప్రవక్తలలోని దీవెనలు మరియు శాపములు పుటలు 499–503 చదువుడి.

"మోషే ఇచ్చిన సూచనల మేరకు ఏబాలు కొండపై రాళ్ళతో ఒక కీర్తి స్థూపమును నిర్మింపవలెను. ఆ రాళ్ళ మీద సున్నము కొట్టి ధర్మశాస్త్రమును వ్రాయవలెను. సీనాయి పర్వతము మీద నుండి మాట్లాడిన పదియాజ్ఞలు మాత్రమే కాకుండా, ఒక పుస్తకములో మోషే వ్రాసిన ధర్మశాస్త్రము కూడా నకలు వ్రాయవలెను. ఆ కీర్తి స్తూపము ప్రక్కన చెక్కబడని ఒక బండతో బలిపీఠమును నిర్మించి దానిపై యెహోవా దేవునికి పశువును బలియర్పించవలెను. ఏబాలు కొండ మీద శాపము మోపబడెను గనుక, దేవుని ధర్మశాస్త్రమును ఇశ్రాయేలీయులు మీరినందున దేవుని ఉగ్రతకు గురైరి కాబట్టి ఆ కొండ మీదే బలిపీఠము నిర్మించవలసిన ప్రాధాన్యత వచ్చినది. ఆవిధముగా ఆ కొండ శాపమునకు గుర్తుగాను దాని మీద నిర్మించిన బలిపీఠము క్రీస్తు యొక్క బలియర్పణ ద్వారా పాప పరిహారము దొరికినదని సూచిస్తుంది –ఎలెన్ జి వైట్, పితరులు మరియు ప్రవక్తలు, పుట 500.

అయితే ప్రభు రాత్రి భోజన సంస్కారమును ఆచరించటమంటే వారు విచారమును వ్యక్తపరచుటకు పాల్గొన్న సంస్కారముగా పరిగణింపలేదు. దాని లక్ష్యము అది కాదు. యేసు యొక్క శిష్యులు ఆ భోజన బల్ల చుట్టూ సమావేశమైనప్పుడు విలపించుటకు కాదు గాని, వారు గత కాలములో అనుసరించిన మతపరమైన అనుభావాలను గూర్చి ఆలోచించక ఆ అనుభవము ఉన్నతమైనదైనను ఏది ఏమైన వాటిని గురించి వారి యొక్క విచారమును తెల్పుటకు వారు ప్రభురాత్రి భోజన సంస్కారములో పాల్గొనమని చెప్పలేదు. ఇంకను వారి మధ్యనున్న విబేధములను గూర్చి కూడా వారు చర్చించుకోనవసరములేదు. వారు పాల్గొనవలసిన సంస్కారములో ఒక సిద్ధపాటుకు సంభవించినది మాత్రమే అందులో ఇవన్నియు ఇమిడియున్నవి. స్వీయ పరీక్ష చేసికొనుట పాపమును ఒప్పుకొనుట, వారి మధ్య నున్న విబేధములను సరిచేసుకొనుట ఇవన్నియు చేసినట్లుగా అందులో భాగముగా చేర్చబడినవి. ఇప్పుడు వారు (శిష్యులు) క్రీస్తును కలుసుకొనుటకు వచ్చిరి. వారు సిలువ ఛాయలో నిలువబడవలసినవారు కాదు గాని దాని యొక్క రక్షణ కలిగించే వెలుగులో నిలువబడిరి. నీతి సూర్యుని యొక్క కాంతి కిరణములకు వారి ఆత్మను తెరవవలసి యున్నారు. ఎలెన్ జి వైట్, యుగయుగాల ఆకాంక్ష, పుట 659.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. దేవుని కార్యమును మొదట వెదకుడి "అనగా అది నీకేమి అర్థమునిస్తున్నది?" ఆ నియమము నీ అనుదిన జీవితమును ఏవిధముగా తీర్చిదిద్దుచున్నది?
2. మన అనుదిన జీవితములో విస్తారమైన పని కలిగి యుండుట వలన సుళువుగా మనము మన ప్రభువును మరచిపోయే ప్రమాదముందనే చివరి ప్రశ్న బుధవారం పాఠములో ఉన్నది. దానికి జవాబు ఏమిటో పరిశీలించుడి. ఆ విధముగా మరచిపోవుట ఏవిధంగా సాధ్యమవుతుంది? దానికి పరిష్కారమార్గములేమిటి?
3. సెవెంతు డే ఎడ్వంటిస్టు సంఘ సభ్యులముగా ఇప్పుడు యేసు పరలోకపు గుడారములో మన పక్షమున పరిచర్య చేయుచున్నాడని నమ్ముచున్నాము. ఇట్టి నమ్మకము మనకు ఎటువంటి బలమునకు, నిరీక్షణకు ఆధారమును ఇస్తుంది? యేసు పరలోకపు గుడారములో మన కొరకు "విజ్ఞాపన" సేవ చేయుచున్నాడనే జ్ఞానము కలిగియుండుట ఎందువలన అవసరము? (హెబ్రీ 7:25).

❋✶❋